తండ్రితో గొడవ.. యువతి ఆత్మహత్య

దుండిగల్, సెప్టెంబర్ 6 : ఏపీలోని గుంటూరులో ఉద్యోగం చేయడం ఇష్టం లేని ఓ యువతి.. తండ్రితో గొడవపడి.. అపార్ట్‌మెంట్‌లోని మూడవ అంతస్థుపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ.పోచంపల్లి, గండిమైసమ్మలోని గణేశ్‌నగర్‌కు చెందిన టి.నర్సింహాసాగర్ కుమార్తె కావ్యశ్రీ(22) ఏపీలోని గుంటూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి ఎంపికైంది. అయితే తనకు మాత్రం గుంటూరు వెళ్లి ఉద్యోగం చేయడం ఇష్టం లేదు. ఇదే విషయమై తండ్రి, కూతురు మధ్య శుక్రవారం మధ్యాహ్నం గొడవ జరిగింది. మనస్తాపం చెందిన కావ్యశ్రీ తాము నివాసముంటున్న సాయిమీనా నిలయం అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్థు పై నుంచి కిందకు దూకింది. తీవ్రంగా గాయపడిన కావ్యశ్రీని కుటుంబసభ్యులు వెంటనే చికిత్స కోసం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన అక్కడి వైద్యులు అప్పటికే ఆమె మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలంటూ మోసాలు

పజాపాలన కాంట్రాక్టులంటూ వసూళ్లు

ముగ్గురు సభ్యుల ముఠా అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రజా పాలనలోని దరఖాస్తుల డిజిటలైజేషన్ కాంట్రాక్టులు ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ ప్రజలను మోసం చేస్తున్న పాత నేరస్థుడితోపాటు అతడికి సహకరిస్తున్న మరో ఇద్దరిని ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. సూర్యపేట జిల్లా జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ అలియాస్ షేక్ మున్నా 2016లో కోదాడలో డిగ్రీ పూర్తిచేసి హైదరాబాద్‌కువచ్చి ఎల్బీనగర్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్లిక్సీ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలో రెండేండ్లు పని చేసి ఒక వ్యక్తికి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేయడంతో కేసు నమోదయ్యింది. ఈ కేసులో అరెస్టై.. బెయిల్‌పై బయటకు వచ్చి.. 2021లో 'లక్ష్మణ్ కార్పొరేట్స్' పేరుతో దిల్‌సుఖ్‌నగర్‌లో కన్సల్టెన్సీ ప్రారంభించాడు. ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన డిజిటలైజేషన్ వర్క్‌లకు సంబంధించిన కాంట్రాక్టులు చేసే వారి వద్దనుంచి సబ్ కాంట్రాక్టులు తీసుకొని స్కానింగ్, డాక్యుమెంటేషన్, డేటా ఎంట్రీ పనులు చేశాడు. 2023లో ఎల్బీనగర్ సీవైఈ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఐటీ, నాన్ ఐటీ సొల్యూషన్ మరో సంస్థను ప్రారంభించాడు. లక్ష్మణాచారి, రామస్వామిలను ఏజెంట్లుగా నియమించుకున్నాడు. ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్లలోని ఎఫ్‌సీఐ, ఎస్‌బీఐ బ్యాంకు, కోర్టుల్లో ఔట్‌సోర్సింగ్, ఏజీ ఆఫీస్, పోస్టాఫీస్, రైల్వే, ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్స్, జీఎస్‌టీ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీలతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు బ్యాక్‌డోర్ నుంచి ఇప్పిస్తానంటూ ప్రచారం చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ముగ్గురు స్నేహితులు తమ పిల్లలకు ఉద్యోగాలు కావాలంటూ ప్రధాన నిందితుడైన షేక్ మున్నాతో మాట్లాడారు. తాను ఉద్యోగాలిప్పిస్తానంటూ వారివద్ద నుంచి రూ. 28 లక్షలు వసూలు చేశాడు. అయితే వాళ్లను ఔట్‌సోర్సింగ్‌లో సబ్ కాంట్రాక్టు నిర్వహించే వారివద్ద పనుల్లో చేర్పించి, ఫేక్ ఐడీ కార్డులు, ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశాడు. మూడు నెలల తర్వాత బాధితులు నిలదీయగా.. మీకు అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చింది, మొదట్లో అనుభవం కోసం ఇలా ఔట్‌సోర్సింగ్‌లో పనిచేయాల్సి ఉంటుందంటూ నమ్మించారు. దీంతో అనుమానం వచ్చిన బాధితులు ఆరా తీయడంతో షేక్ మున్నా మోసాల విషయం తెలిసింది. బాధితులు పోచారం ఐటీ కారిడార్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అలాగే ప్రజాపాలనలో గృహజ్యోతి, గృహలక్ష్మిలకు సంబంధించిన డాక్యుమెంట్లు డిజిటలైజేషన్‌కు సంబంధించిన కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ కోదాడకు చెందిన మరో వ్యక్తి వద్ద రూ. 33 లక్షలు వసూలుచేసి ఫేక్ డాక్యుమెంట్లు ఇచ్చాడు. సూర్యపేటకు చెందిన మరో వ్యక్తి వద్ద మద్యం దుకాణం ఇప్పిస్తానంటూ రూ. 10 లక్షలు వసూలు చేశాడు. ఇలా షేక్ మున్నా, లక్ష్మణాచారి, రామస్వామిలు ఒక ముఠాగా ఏర్పడి మోసాలకు పాల్పడుతుండగా బెంగళూరుకు చెందిన మహ్మద్ మాలిక్, వెస్ట్‌బెంగాల్‌కు చెందిన అకాశ్‌లు నకిలీ ఐడీ కార్డులు, నకిలీ అపాయింట్‌మెంట్‌లు తయారుచేసి వీళ్లకు అందించారు. ఎల్బీనగర్ ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ నేతృత్వంలోని బృందం పోచారం ఐటీ కారిడార్ పోలీసులతో కలిసి ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి రూ. 4 లక్షల నగదు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఒక ప్రింటర్‌తోపాటు వివిధ డిపార్టుమెంట్లకు సంబంధించిన నకిలీ లేఖలు, ఐడీ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితుల పోలీసులు కోసం గాలిస్తున్నారు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

మంగళ్‌హాట్‌లో వ్యక్తి హత్య

అబిడ్స్, సెప్టెంబర్ 6 : ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్‌లోని మున్సిపల్ మార్కెట్ సమీపంలోని సీతారాంపేట నివాసి సయ్యద్ తాజ్‌మహల్ అహ్మద్ అలియాస్ మోసిన్ అహ్మద్(46)పై శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. రక్తపు మగుడులో పడి ఉన్న మోసిన్‌ను చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తరలింగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హత్యకు గల కారణాలు తెలియలేదని శవ పంచనామా చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అయితే హతుడికి సంబంధించినవారే ఈ హత్యకు పాల్పడి ఉంటారని స్థానికంగా తెలుస్తోంది. హతుడికి, అతడి బావకు గత కొంత కాలంగా వివాదాలు నడుస్తున్నాయని, ఈ క్రమంలో అతడిపైనే పోలీసులు, కుటుంబీకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆదివాసీ మహిళకు అండగా ఉంటాం

బాధితురాలిని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 6 : కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో ఆటోడ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆదివాసీ మహిళను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. శుక్రవారం సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ఐసీయూలో చికిత్స పొందుతున్న బాధితురాలిని చూసి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి.. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందిస్తున్న చికిత్స గురించి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారిని అడిగి తెలుసుకునని.. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసి మహిళపై ఇంత పాశవికంగా దాడిచేయడం దారుణమని అన్నారు. నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని డీజీపీని ఆదేశిస్తున్నామని అన్నారు. ఇటీవల దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని, ప్రభుత్వం ఇలాంటి ఘటనలను ఎందుకు నివారించలేకపోతున్నదని ప్రశ్నించారు. వీటివెనక దాగి ఉన్న కుట్రను గుర్తించాలన్నారు. బాధితురాలికి న్యాయం లభించేవరకు తాము అండగా ఉంటామన్నారు. కమిషన్ సభ్యులు నీలా దేవి, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, దళిత్ బహుజన ఫ్రంట్ నాయకులు పి.శంకర్, పులి కల్పన పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో బాధిత మహిళను పరామర్శించిన అనంతరం మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఇంటికి రెండు నల్లా కనెక్షన్లు!

జలమండలి ఎండీ ఆకస్మిక తనిఖీలో బట్టబయలు

సమస్యల పరిష్కారంలో అలసత్వంపై అధికారులపై ఆగ్రహం

సిటీబ్యూరో, సెప్టెంబరు 6 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు నాణ్యత అంశాలపై జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. రాజేంద్రనగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి.. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. గోల్డెన్ హైట్స్ రిజర్వాయర్ ఆవరణ చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించి ప్రైవేట్ వ్యక్తులకు ప్రవేశం నిషేధించాలని ఆదేశించారు. జనరేటర్ కొనుగోలుచేసి ఏళ్లు గడిచినా ఇప్పటికీ కనీసం విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం ఏంటని మండిపడ్డారు. సీవరేజీ ఓవర్‌ఫ్లోకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆలసత్వంపై హైదర్‌నగర్ సెక్షన్ ఆఫీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఉప్పల్‌పల్లిలో ఇంటికి రెండు నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఎండీ పరిశీలనలో తేలడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఏవైనా అక్రమ నల్లా కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ -2 స్వామి, జీఎం సాయిలక్ష్మి, డీజీఎం, మేనేజర్లు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయ ఈవోకు జైలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారనే కేసులో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) మనోహర్‌రెడ్డికి హైకోర్టు నెల రోజుల సాధారణ జైలు శిక్ష , రూ.2 వేల జరిమానాను విధించింది. కరోనా సమయంలో ఆలయానికి చెందిన దుకాణాల లీజు కాలాన్ని జులై 1 నుంచి నవంబర్ వరకు పొడిగించాలని జూన్ 13న హైకోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. వీటిని అమ లు చేయలేదంటూ షాపు లీజుదారుడు ఎ.రాకేశ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ పైవిధంగా తీర్పు వెలువరించారు. తొలుత కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో స్వయంగా విచారణకు హాజరై చెప్పాలని నోటీసులు జారీచేస్తే ఈవో స్పందించలేదు. ఆగస్టు 13న కోర్టుకు హాజరైన ఈవో హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేశామని చెప్పి వాయిదాలు తీసుకున్నారు. వాదనల తర్వాత ఈవోకు జైలుశిక్ష, జరిమానాను విధిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. దీనిపై అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ర్పు అమలును 15 రోజులపాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

లైంగికదాడి కేసులో నిందితుడికి జీవిత ఖైదు

చార్మినార్, సెప్టెంబర్ 6 : పోక్సో కేసులో నిందితుడికి కోర్టు జీవిత కారాగార శిక్ష విధించింది. ఈ ఘటన ఛత్రినాఖ పోలీస్‌స్టేషన్ పరిధిలో చో టు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే బాధితురాలు 2019లో ఘటన జరిగినప్పుడు 7వ తరగతి విద్యాభ్యాసం కొనసాగిస్తుంది. ఆ రోజు పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో నిందితు డు రాకేశ్ అలియాస్ చింటూ.. ఆ బాలికను తన ఇంటికి ఆహ్వానించాడు. వరుసకు సోదరుడిగా పిలుస్తున్నాడని భావించిన బాలిక.. అతడి ఇంటికి వెళ్లగానే లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం ఇంటికి వెళ్లిన బాలిక.. తల్లిదండ్రులకు విషయం చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఛత్రినాఖ పోలీసులు కేసు ద ర్యాప్తు చేపట్టారు. అయితే.. బాధితురాలిని పేట్ల బుర్జ్ ప్రసూతి ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించగా .. పొత్తి కడుపులో ఇన్‌ఫెక్షన్ వచ్చి తుదిశ్వాస విడిచింది. దీనిపై పోలీసులు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా.. కేసు పూర్వపరాలను పరిశీలించిన నాంపల్లి ప్రత్యే క కోర్టు న్యాయమూర్తి అనిత.. నిందితుడికి జీవితకాల శిక్ష, రూ.10వేల జరిమానాను విధించారు. అలాగే.. బాధితురాలికి రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పును వెలువరించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

వినాయక మండపం వద్ద విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

నవీన్‌చారి (ఫైల్)

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6: వినాయక మండపం వద్ద అపశృతి చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో యువకుడు మృతి చెందగా.. అతడిని కాపాడబోయిన మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పేట్ బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం...కొంపల్లి మున్సిపాలిటీ, దూలపల్లి విలేజ్‌లో రామాలయం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేశ్ మండపాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఉప్పరోళ్ల నవీన్‌చారి(28) మండపం పైకప్పు కవర్‌కు వర్షం పడితే చినుకులు పడ కుండా ఉండేందుకు బైండింగ్ వైర్‌తో తాడిపత్రి కవర్‌ను కట్టుతున్నాడు. ఈ క్రమంలో బైండింగ్ వైరు మండపం పైకి విసిరగా.. అది ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లపై పడింది. ఒక్కసారిగా షార్ట్‌సర్క్యూట్‌తో అపస్మారక స్థితిలో పడిపోగా .. అక్కడే ఉన్న మరో వ్యక్తి వడ్ల శంకరాచారి.. నవీన్‌ను కాపాడే ప్రయత్నం చేస్తుండగా అతను షాక్‌కు గురయ్యాడు. స్థానికులు వారిని శ్రీకర ఆసుపత్రికి తరలించగా నవీన్‌చారి అప్పటికే మృతి చెందగా, శంకరాచారికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోట్లు వసూలు చేసి.. బోర్డు తిప్పేసి

నిండాముంచిన రియల్ ఎస్టేట్

భూమి కొంటే. అసలు.. వడ్డీ చెల్లిస్తామంటూ.. మోసం

కేపీహెచ్‌బీకాలనీ పీఎస్‌ను ఆశ్రయించిన బాధితులు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 6 : భూమి కొంటే.. ఇచ్చిన డబ్బులకు నెల నెలా వడ్డీ చెల్లిస్తామన్నారు... ఇచ్చిన కాలవ్యవధిలో వడ్డీతోసహా అసలు చెల్లించి.. రిజిస్ట్రేషన్ చేసిన భూమిని తిరిగి తీసుకుంటామని నమ్మించారు. అలా కోట్లాది రూపాయలు వసూలు చేసిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ చివరికి బోర్డు తిప్పేసింది. మోసం పోయామని గుర్తించిన బాధితులు కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్‌కు క్యూ కట్టారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్‌లో కె.సురేశ్‌కుమార్, వెంకటేశ్ రెండేండ్ల కిందట వీ వన్ ఇన్ ఫ్రా గ్రూపు పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థను ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం, నర్సాపూర్ గ్రామంలో సంస్థకు చెందిన 30 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టారు. ఈ స్థలంలో గుంటకు ఐదు లక్షలుగా రేటు ఫిక్స్‌చేసి.. మార్కెట్ చేయడం మొదలు పెట్టారు. ఐదు లక్షలు చెల్లించిన వారికి గుంట భూమిని రిజిస్ట్రేషన్ చేస్తారు. ఆ తర్వాత నెల నుంచి చెల్లించిన ఐదు లక్షలకు గాను.. ప్రతి నెలా రూ.20వేల చొప్పున వడ్డీ చెల్లిస్తారు. 25 నెలల కాలవ్యవధి తర్వాత వడ్డీతోపాటు అసలు చెల్లించి.. కొనుగోలు చేసిన భూమిని తిరిగి తీసుకుంటామనేది సంస్థ వాగ్దానం. దీన్ని నమ్మిన చాలామంది వడ్డీతో పాటు.. అసలు కూడా వస్తుందని ఆశతో భూములను కొన్నారు. మొదట్లో భూమిని కొన్న వారికి నమ్మకంగా వడ్డీ చెల్లించారు. దీంతో ఒకరికి తెలియకుండా మరొకరు భూమిని కొనుగోలు చేశారు. అయితే అందులో కొందరికీ నెలనెలా వడ్డీ రాకపోవడంతో సంస్థ కార్యాలయానికి వచ్చి ఆరా తీయగా.. సరైన సమాధానం రాలేదు. అలాగే.. ఎండీ సురేశ్‌కుమార్ కూడా కనిపించలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన దాదాపు 80 మంది బాధితులు.. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్‌ను ఆశ్రయించారు. అయితే ఏడుగురు మాత్రమే ఫిర్యాదు చేశారని, ఈ కేసును ఇవోడబ్ల్యూ పోలీసు విభాగం దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్‌రావు తెలిపారు.





కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

మెహిదీపట్నం శాఖ
10-3-3ఎ, మెహిదీపట్నం, హైదరాబాద్-500028
టెలిఫోన్ నెం.లు: 040-23438711, 7382932279, 9966666465

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 25-09-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు
బయానా దాఖలుకు చివరి తేది: 23-09-2024న సా. 5.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6), 9(1)నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు: 1. శ్రీ కమర్ అహ్మద్ ఖురేషీ తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషీ, 9-4-87/1/1బి, ఫ్లాట్ నె.304, టోలిచౌకి, ఎఎల్ కరీమ్ కాలనీ, గోల్కొండ, హైదరాబాద్-500008 (రుణగ్రహీత), **2. శ్రీ అఫ్తాబ్ అహ్మద్ ఖురేషీ తండ్రి ఇక్బాల్ అహ్మద్ ఖురేషీ,** 13-6-437/7/2/బి, బహదూర్ యార్ జంగ్ కాలనీ, గోల్కొండ, హైదరాబాద్-500008 (జిపిఎ హోల్డర్ మరియు హామీదారు)
31.07.2024 నాటికి మొత్తం బకాయి: రూ. 3,79,06,121.36 (మూడు కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల ఆరు వేల ఒక వంద ఇరవై ఒక్క రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) మరియు 01.08.2024 నుండి వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు,

స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పుత్లిబౌలి వద్ద గల, మున్సిపల్ నెం.లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1-498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-434/2 కలిగిన ఆవరణలో, 928.00 చ.గజాలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 27.4 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, (కామన్ ఏరియాలు ఒక కార్ పార్కింగ్‌తో కలిపి), 1000 చ.అ. బిల్టప్ ఏరియాతో "అభినందన్ టవర్"లో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.5-1-434, 497, 498/ ఫ్లాట్ నెం.401/4ఎఫ్ యావత్తు, సరిహద్దులు: (PTIN No.1140526274), **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్ మరియు ఫ్లాట్ నెం.402, దక్షిణం: ఖాళీ, తూర్పు: మెట్లు, పడమర: ఖాళీ, **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** ఉత్తరం మధుమతికి చెందిన ముల్లీస్, దక్షిణం: జామ్ బాగ్‌కు వెళ్లే పబ్లిక్ రోడ్, తూర్పు: రాజా ధన్‌రాజ్ గిరి ముల్లీస్, పడమర: జి.నర్సింలు మరియు ఇతరుల ముల్లీస్ మరియు రెండు అంతస్తులు.

రిజర్వు ధర: రూ. 55,89,000/- **బయానా: రూ. 5,58,900/-**

2. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పుత్లిబౌలి వద్ద గల, మున్సిపల్ నెం.లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1-498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-434/2 కలిగిన ఆవరణలో, 928.00 చ.గజాలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 27.4 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా, (కామన్ ఏరియాలు ఒక కార్ పార్కింగ్‌తో కలిపి), 1200 చ.అ. బిల్టప్ ఏరియాతో "అభినందన్ టవర్"లో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.5-1-434, 497, 498/ ఫ్లాట్ నెం.405/4ఎఫ్ యావత్తు, సరిహద్దులు: (PTIN No.1140526278), **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నెం.404 మరియు కారిడార్, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** ఉత్తరం మధుమతికి చెందిన ముల్లీస్, దక్షిణం: జామ్ బాగ్‌కు వెళ్లే పబ్లిక్ రోడ్, తూర్పు: రాజా ధన్‌రాజ్ గిరి ముల్లీస్, పడమర: జి.నర్సింలు మరియు ఇతరుల ముల్లీస్ మరియు రెండు అంతస్తులు.

రిజర్వు ధర: రూ. 56,45,000/- **బయానా: రూ. 5,64,500/-**

3. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పుత్లిబౌలి వద్ద గల, మున్సిపల్ నెం.లు 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1-498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/5, 5-1-434, 5-1-434/1 మరియు 5-1-